# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 28
అక్టోబర్ 2024 , పేజీలు 06


స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ప్రక్రియలో

## ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యత

- రాష్ట్ర వెనుకబడిన తరగతుల
**కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్**

**మంచిర్యాల ప్రతినిధి, 28అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థలలో కులాల వారిగా రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రజల అభిప్రాయాల సేకరణ కొరకు నిర్వహించిన బహిరంగ విచారణ కార్యక్రమానికి కమిటీ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యామలాదేవి, బి.సి. సంఘాల ప్రతినిధులు, నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ స్థానిక సంస్థలలో కులాల వారిగా రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ సర్వే




నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో అన్ని రంగాల ప్రముఖులు, సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ, ఇతరుల అన్నింటికి సంబంధించి సర్వే నిర్వహించడం జరుగుతుందని, వెనుకబడిన తరగతులకు సంబంధించిన జనాభా శాతం, ఇతర కులాలకు సంబంధిత వివరాలను స్పష్టంగా సేకరించడం జరుగుతుందని, ప్రక్రియ పూర్తయిన తరువాత ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు.

మిగితా...2లో

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై

## ప్రత్యేక చర్యలు

**జిల్లా అదనపు - కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

మంచిర్యాల ప్రతినిధి, 28అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :



ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు,

బప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో

## పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన గోలెం గంగ చీపూరు దుబ్బా గ్రామ శివారులో గల పట్టా భూమిలో వంశపారంపర్యంగా తనకు రావాల్సిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికల్ పేట మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన అల్లూరి అజయ్ కుమార్ తనకు కంటిచూపు లేనందున సదరం శిబిరంలో పరీక్ష నిర్వహించి దృవపత్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రైతులు తమ భూములకు సాగునీరు అందించాలని, వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన పవార్ రాము తన ఇంటి పైనుండి విద్యుత్ తీగలు ఉన్నందున తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

మిగితా...2లో

## జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలు రాజకీయంగానే విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, అభివృద్ధి సాధిస్తారు

**- రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**

**నిర్మల్ అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగం, ఆర్థిక, సామాజిక అభివృద్ధి, సాధికారత సాధించే దిశగా రిజర్వేషన్ల అమలుకు సమగ్ర సర్వే చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు,సోమవారం ఆదిలాబాద్ లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా అధికారులు, వివిధ బీసీ కుల సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్, సభ్యులు రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలు రాజకీయంగానే విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, అభివృద్ధి సాధిస్తారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీసీ జనాభాకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పౌరుల అభ్యర్ధనలు, సూచనలు కమిషన్ బృందం స్వీకరించారు. వివిధ బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయం, సూచనను పరిశీలించి పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇంకనూ ఎవరైనా తమ అభిప్రాయాలు, వినతులు సమర్పించలానుకుంటే నవంబర్ 13, సాయంత్రం 5 గంటల వరకు నేరుగాను, ఉత్తరాల ద్వారానూ హైదరాబాదు లోని తమ కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సర్వే జరగనుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజాభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. చేపట్టనున్న సమగ్ర సర్వేకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ బహిరంగ విచారణ కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందికి బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే హైదరాబాదులో బీసీ కుల గణన ప్రక్రియ నిర్వహణకు అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తయిన వెంటనే అధికారులు జిల్లా స్థాయిలో అధికారులకు శిక్షణను ఇస్తారన్నారు. ఇంకనూ ప్రజలు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేయాలకునే వారు జిల్లా నోడల్ అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చునని తెలిపారు. సమగ్ర సర్వేకు సంబంధించి జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ బహిరంగ విచారణ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు రాజార్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ శ్యామల, ఉమ్మడి జిల్లాల అధికారులు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.









సూర్య



### ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో

## పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

రెబ్బెన మండలం ఇందిరా నగర్ గ్రామానికి చెందిన పడిగల నరేష్ గతంలో తమ గ్రామం సింగరేణి భూ సేకరణలో పోయినందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం రాళ్ల పేట గ్రామానికి చెందిన రెడ్డి శ్రీనివాస్ తాను వంకులం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ కార్మికుడిగా పనిచేస్తుండగా అన్యాయంగా తొలగించారని తిరిగి



నియమించి తనను ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన కోరిడా ఓదెలు తన భార్య, కుమారుడు దివ్యాంగులు అయినందున పోషణకు ఇబ్బందిగా ఉందని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన బండ పోశం తన పేరిట గ్రామ శివారులో గల పట్ల భూమికి సంబంధించి పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహెగాం మండలం దిగిడా రాంపూర్ గ్రామానికి చెందిన కోవ మారుభాయి తన పేరిట గల పట్టాభూమి ఆన్ లైన్ లో నమోదు కానందున వివరాలు నమోదు చేసి పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గత ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందించుకోవాలి

### బాసర ఎంఈఓ జి. మైసాజీ

ముధోల్ 28 ,అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :

విద్యార్థులు పుస్తకాలు చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలని బాసర మండల విద్యాధికారి జి. మైసాజి అన్నారు. బాసర మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో యూఎస్ఏ పౌరుల ఆర్థిక సాయంతో నిర్వహించబడుతున్న రూమ్ టు రీడ్ ఇండియా స్పాన్సర్షిప్ ద్వారా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో మోడల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేశారన్నారు. కలర్ ఫుల్ పెయింటింగ్స్, ప్రత్యేక గ్రంథాలయ గది, విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలంగా టేబుళ్లు, కార్పెట్, పుస్తకాలు అమర్చుకోవడానికి ర్యాక్స్ విద్యార్థులు గీసిన చిత్రాలు, రాసిన కథలు ప్రదర్శించడానికి పిన్బోర్డ్స్, తదితర సౌక ర్యాలు సమకూర్చడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ నర్సారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజశ్రీ, ప్రధానోపాధ్యాయులు తదితరలు పాల్గొన్నారు.




### స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ప్రక్రియలో

# ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యత

### - రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ గౌడ్

మొదటి పేజీ తరువాయి...










రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగిందని, రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఈ క్రమంలో సమగ్ర సర్వే చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఎ, బి, సి, డి, ఈ గ్రూపుల వారిగా రిజర్వేషన్ల కేటాయింపుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రూపులలో మార్పులు, చేర్పులపై అందించిన అభిప్రాయాలను పరిశీలించడం జరుగుతుందని, హైకోర్టులో డిసెంబర్ 9వ తేదీలోగా పూర్తి వివరాలు సమర్పించడం జరుగుతుందని, ఈలోగా అన్ని వివరాలతో సిద్ధం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. కులాల ప్రకారం ఉన్న జనాభాపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించి శిక్షణ అందించడం జరుగుతుందని, వివరాల సేకరణలో భాగంగా నిర్ణీత నమూనాలో కుటుంబ పెద్ద సంతకం, ఎన్యుమరేటర్ సంతకాలు ఉ ంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో బహిరంగ విచారణలో భాగంగా తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయదలచిన వారు హైదరాబాద్ లోని ఖైరతాబాద్, జలమండలి కార్యాలయం వెనుక ఉన్న బి.సి. కమీషన్ కార్యాలయం 4వ అంతస్తులో వ్యక్తిగతంగా, పోస్టు ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే విధంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి భవిష్యత్ కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

15 రోజులల్లో ఇంటింటి సర్వే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటక, బీహార్లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తరువాత ఎక్కడైనా చెల్లుబాటు అయ్యే అంశంపై సమాలోచనాలు చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనార్టీ, ఇతర అన్ని కులాలకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల కేటాయింపు కొరకు జరుగుచున్న బహిరంగ విచారణలో ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను నిర్భయంగా తెలియజేయవచ్చని, ఆర్థిక, సామాజిక,



రాజకీయ రంగాలలో అందరు అభివృద్ధి చెందే విధంగా ప్రజల అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా నియమించిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగిన శిక్షణ అందించడం జరుగుతుందని, నిర్ణీత గడువులోగా అభిప్రాయ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి వివరాలతో నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

### బీజేపీ సభ్యత నమోదును వేగవంతం చేయాలి

గుడిహత్నూర్ : అక్టోబర్, 28 మేజర్ సూర్య న్యూస్:

బీజేపీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని వేగంతం చేయాలని పార్లమెంట్, కన్వీనర్, అయ్యన్న గారి భూమయ్య అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పతంగె బ్రహ్మానంద్, అన్నారుమండల కేంద్రంలో శివ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన బోత్ నియోజవర్గ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ముఖ్య కార్యకర్త సమావేశానికి పార్లమెంట్ కన్వీనర్ అన్నయ్య గారి భూమయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయింది కాంగ్రెస్ పార్టీ ఫైనల్ ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చేసింది తెలంగాణలో మనమే అధికారంలోకి రాబోతున్నాం బూత్, సభ్యత కూడా సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి ప్రతి క్రియాశీల కార్యకర్త 100 సభ్యత్వాలు చేయాలని భవిష్యత్తులో పార్టీ బాధ్యతలు స్వీకరించాలన్న ప్రజా ప్రతినిధిగా పార్టీ బీఫామ్ పొందాలన్న ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ బాబా రావు పాటిల్, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రామ్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి కొల్లూరి శేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు శివ వివిధ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు బూత్ అధ్యక్షులు మండల నాయకులు మహేష్ నేత,కార్యకర్తలు పాల్గొన్నారు.



### బాణసంచా దుకాణదారులు నిబంధనలు పాటించాలి

### - మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి

కాసిపేట,అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్

బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి సూచించారు.రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని తెలిపారు. మందమర్రి సర్కిల్ పరిధిలో దీపావళి సందర్భంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణసంచా ఇళ్లల్లో షాపులలో జన సముదాయాల మధ్య గోదాములలో నిల్వ చేసిన, లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపిన, అదే విధంగా బాణసంచా విక్రయించే దుకాణదారులు పోలీసుల సూచనలు,నియమ నిబంధనలను పాటించకపోయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ కచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించినటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు.



# విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించేందుకు లైబ్రరీ ఏర్పాటు

## - మండల విద్యాధికారి పోచయ్య

**బెల్లంపల్లి, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో చదవడం అలవాటు చేయడం ద్వారా వారిని స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దేందుకు జిల్లాలో రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్ , యు ఎస్ ఐ డి సహకారంతో కార్యక్రమం చేపట్టినట్లు మండల విద్యాధికారి పోచయ్య తెలిపారు. సోమవారం బెల్లంపల్లి పట్టణం లోని నెంబర్ టు ఇంక్లైన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల లైబ్రరీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ కు అనుబంధంగా విద్యాశాఖ సమన్వయంతో మండలానికి ఒక మండల మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎన్ఓ సాదు లింగయ్య మాట్లాడుతూ రూమ్ టు రీడ్ ఇండియా వారు ఏర్పాటు చేసిన ఈ మోడల్ లైబ్రరీలో వివిధ రకాల రంగురంగుల కథల పుస్తకాలను,పఠన సామాగ్రి ద్వారా విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు పెంపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మధు, బెల్లంపల్లి మండల కౌన్సిలర్ వెంకటేష్ , బెల్లంపల్లి మండల హై స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్



# సరస్వతి అమ్మవారికి నృత్య కళార్చన

## - గురువులు విద్యార్థులకు సర్టిఫికెట్ మెమొంటో-బహుకరణ

**ముధోల్,28అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ స్పార్క్ ఆఫ్ ట్రెడిషన్స్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ శ్రీ జ్ఞాన సరస్వతి నృత్య కళార్చన వారి ఆధ్వర్యంలో అకాడమీ ప్రెసిడెంట్ ఆర్గనైజర్ ఫౌండర్ బి. నాగేంద్ర యాదవ్ నేతృత్వంలో తెలంగాణ -ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల నుండి దాదాపు 160 మంది ఆదివారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఏకధాటిగా తమ కలను ప్రదర్శించారు. ఉదయం ఏడు గంటలకు బాసర ఆలయ క్షేత్రంలోని కోటి గాజుల మండపంలో




కలవేదికపై ఆలయ పరిపాలన అధికారి విజయ రామారావు, సుదర్శన్ గౌడ్, వేద పండితులు నవీన్ శర్మ, సంజు పూజారి, ప్రవీణ్ పాటక్, మదన్ మహారాజ్ నేతృత్వంలో వేదమంత్రాలు మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి నృత్యాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భరతనాట్యం- కూచిపూడి-కర్ణాటక సంగీతం ఆటపాటలతో కోటిగాజుల మండపం హోరెత్తింది. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన కళాకారుల తల్లిదండ్రులతో పాటు భక్తులు ప్రదర్శనలు చూసి అబ్బురపరిచారు. ఈ నేపథ్యంలో ఫౌండేషన్ చైర్మన్ నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ భారత దేశంలో అనేక దేవాలయాలు ఉన్నప్పటికీ మన దేశంలో చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం తెలంగాణ రాష్ట్రంలోని ఇక్కడ ఉండడం చాలా గర్వకారణం అని నిజానికి ఇక్కడ విద్యార్థులకు అక్షర శ్రీకారం దిద్దటానికి వస్తారు కానీ సరస్వతి అమ్మవారు కల కూడా అంతే అవసరం ఉంటుంది. అమ్మవారికి చేతిలో వీణ ఉండడంతో ఎంతో సంగీతంపై మక్కువ చూపిన అమ్మవారు ఇక్కడ మా విద్యార్థులచే కల ప్రదర్శన ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు దేశ నలుమూలల నుండి అనేక ఆలయాలతో పాటు విదేశాల్లో కూడా మా విద్యార్థులచే అక్కడను ద్వారా ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని ఇప్పటికే కాశి రామేశ్వరం తిరుపతి కనకదుర్గ సారంగపాణి బాసర ద్వారా తిరుమల కంచి అన్నవరం శ్రీకాకుళం శ్రీశైలం ఉజ్జయిని ఇలా అనేక దేశాల నలుమూలల నుండి పవిత్ర పుణ్య దేవాలయాల్లో మా ప్రదర్శనలు ఇచ్చి ఇప్పటికే లింకా బుక్ లో చేరామని తెలిపారు. ఇక్కడ మాకు సహకరించిన ఆలయ అధికారి విజయ రామారావు వారి సిబ్బందితోపాటు అన్ని సౌకర్యాలు కల్పించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు నృత్య జ్ఞాన జ్యోతి గురువులకు నృత్య జ్ఞాన సరస్వతి అనే పురస్కారాలతో పాటు మెమొంటో సర్టిఫికెట్లను గురువులకు విద్యార్థులకు బహుకరించారు. విద్యార్థుల ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడుతూ బాసర ఆలయ పరిపాలన అధికారి విజయ రామారావు అన్నారు. చాలా చక్కగా మంచి డిసిప్లేన్తో ఉన్న విద్యార్థులు తమ ప్రదర్శనను చూసి ఆకట్టుకునేలా ఉందని వారికి అభినందించారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం అమ్మవారు క్షేత్రంలో కళ ప్రదర్శన ఇవ్వడం చాలా సంతోషకరమని ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు చైతన్య ఆర్ఎస్ ప్రసాద్, వేదల అనుదేవులపల్లి శ్రీవిద్య, నాట్యమయూరి మజకన్న ప్రసన్న, మోహన్, పద్మజ, మల్లికార్జున, దుర్గా, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు లైసెన్స్‌ను తీసుకోవాలి



**ముధోల్ 28 ,అక్టోబర్ సూర్య మేజర్ న్యూస్ :**

విధిగా లైసెన్స్ ను గ్రామపంచాయతీ ద్వారా తీసుకోవాలని ఈఓ ప్రసాద్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్లో వ్యాపారస్తులకు లైసెన్స్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేని వారు లైసెన్స్ ను తీసుకోవడంతో పాటు లైసెన్స్ రెన్యూవల్ చేసుకోలేని వారు చేసుకోవాలని అన్నారు. వ్యాపారస్తులు ఆన్లైన్లో రుసుమును చెల్లించాలన్నారు.ప్రతి షాప్ కు వెళ్లి లైసెన్స్ లైసెన్స్ అవశ్యకత వివరించారు. లైసెన్స్ తీసుకోవడం వల్ల వ్యాపారస్తులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మాధవ్, ప్రవీణ్ తదితరులున్నారు.

# కేటీఆర్ ఇంటిపై సోదాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యంగా దాడి చేయించడం దుర్మార్గం

## - కేటీఆర్ ఇంటిపై దౌర్జన్యంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం - బడికల శ్రావణ్ బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

కేటీఆర్ ఇంటిపై సోదాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యంగా దాడి చేయడం దుర్మార్గం అని బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ కారణం, వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు, ప్రతిపక్ష పార్టీ నేత ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడం కుట్రపూరితనం,ఎక్కడ ఎదో జరిగితే అది కేటీఆర్ కు ఏం సంబంధం, రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయి, రేవంత్ సోదరుల ఇళ్ళపై పోలీసులకు ఇలాగే చేసే ధైర్యం ఉందా, ప్రజాస్వామ్యాన్ని కాపాడే



మీరు ఈ విధంగా ప్రవర్తించడం వ్యవస్థ కు మంచిది కాదు, కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకం, పై నుండి మోడీ, అదానీలే రేవంత్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారనీ,చిల్లర దాడులు మమ్మల్ని బయపెట్టలేవు,మాకు అరెస్టులు కొత్త కాదు,ఎఫ్ఐఆర్, సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు, ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దాడులు, ప్రతిపక్ష నేతగా ప్రజల్లో కేటీఆర్‌కి వస్తున్న ఆదరణ తట్టుకోలేకే దాడులు చేస్తున్నారు, వరదల సందర్భంగా భౌతిక దాడులు చేస్తేనే ఎం కాలేదని ఇప్పుడు పోలీసులను వాడుతున్నారు, ప్రజా గొంతుకైన కేటీఆర్‌కి సమాధానం చెప్పలేక చిల్లర వేషాలు వేస్తున్నారు,ఎన్ని కుట్రలు చేసినా మా ప్రజా పోరాటం ఆగదు, లేనివి ఉన్నట్టు సృష్టించి కేసులు బనాయించాలని చూడడం దుర్మార్గం,మీరు ఎంత దుర్మార్గానికి దిగజారినా కేటీఆర్ ఇమేజ్ పెరుగుతుంది తప్ప తగ్గదు అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు అరుణ్, రోషన్, ప్రసాద్, కిరణ్, సంతోష్, రాజుకుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి-

## తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్

**భైంసా టౌన్,అక్టోబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ డి.ఏ,పిఆర్సీ,పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ భైంసా మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ పి.ప్రవీణ్ కు తపస్ బృందం వినతి పత్రం అందజేసింది.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్,నాయకులు విఠల్ రెడ్డి,ఆర్.రాజేశ్వర్,పండరి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణహితలో గల్లంతైన మూడవ వ్యక్తి మృతదేహం లభ్యం

**బెజ్జూర్,అక్టోబర్ 28,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని సోమిని గ్రామం వద్ద గల ప్రాణహిత నదిలో ఎర్ర బండ వద్ద శనివారం ముగ్గురు యువకులు గల్లంతు అయ్యారు. వీరిలో జాహీర్,ఇర్షాద్ మృతదేహాలు ఆదివారం లభ్యం అయ్యాయి.గల్లంతైన మరో యువకుడు మోయిన్(19) మృతదేహం సోమవారం మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి మండలం రాచర్ల సమీపంలో లభించినట్లు ఎస్ఐ విక్రం తెలిపారు.వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సూర్య
మంగళవారం 29 అక్టోబర్ 2024

## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### - బీజెఎల్‌పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్, అక్టోబర్28 సూర్య మేజర్ న్యూస్:**




రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగం చేసుకోవాలని బీజెఎల్‌పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని సిద్ధిలకుంట గ్రామంలో సోమవారం ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ.2300 బోనస్ రూ.500 ఉంటుందని అన్నారు. దళారులకు అమ్ముకోకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలని సూచించారు. అనంతరం సిద్ధిలకుంట గ్రామంలో 80.50 లక్షలతో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు శంఖుస్థాపన చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ తో వ్యవసాయానికి నీటి వసతి సమకూర్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రామనాథ్, సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, మార గంగారెడ్డి, అశోక్, మైపాల్ రెడ్డి, నర్సారెడ్డి, భూమేశ్ జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## గుస్సాడి కనక రాజు కుటుబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి స్వగ్రామంలో ఇటీవల ప్రముఖ నృత్యకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడి కనకరాజు మృతి పట్ల మాజీ మత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గుస్సాడీ నృత్యానికి కనకరాజు చేసిన సమున్నతమైన సేవలను, అంకితభావాన్ని అల్లోల కొనియాడారు. సాంస్కృతిక వారసత్వ చిహ్నాలేవీ వాటి స్వాభావిక స్వరూపాన్ని కోల్పోకూడదన్న కనకరాజు తపనను ప్రశంసించారు. ఆయన కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు విజయ డైరీ మాజీ చైర్మన్ లోక భూమరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాపురావ్ , మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ ఉన్నారు



## సత్య సాయి బాలవికాస్ సెంటర్ ప్రారంభం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి తలపెట్టిన సత్య సాయి బాల వికాస్ సెంటర్ రామకృష్ణాపూర్ పట్టణంలో విద్యానగర్ నందు ఆదివారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్



ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ శ్రీమతి నాగమణి, రత్నాకర్ బాలవికాస్ సెంటర్ ని నిర్వహించారు. ఇందులో బాల బాలికలు వారి తల్లిదండ్రులు, సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు

### -సీఐ శశిధర్ రెడ్డి



**మందమర్రి, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
రోడ్డు ప్రమాదాలకు కారణాలను గుర్తించి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సీపీ శ్రీనివాస్ ఆదేశానుసారం సోమవారం నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులు సంయుక్తంగా సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగిన బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు రహదారి భద్రతా చర్యలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ జాతీయ రహదారి అధికారులు పాల్గొన్నారు.

## భైంసా టౌన్ సిఐకి ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,అక్టోబర్ 28,సూర్య మేజర్ న్యూస్:**
సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి,నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్,ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ పెంటాజీ ఇటీవల భైంసా టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన గోపీనాథ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేయాలని సోషల్ జస్టిస్ సభ్యులకు సూచించారు.




## నేడు స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థులకు ధృవ పత్రాల పరిశీలన

**నిర్మల్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
డీఎస్సీ 2024 ఎస్జిటి (స్పెషల్ ఎడ్యుకేషన్) మరియు స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) 1:3 అభ్యర్థుల యొక్క ధృవ పత్రాల పరిశీలన తేదీ 29.10.2024 ఉదయం 10గంల నుండి నిర్వహించ బడు తుందని జిల్లా విద్యా శాఖాధీకారి డా.ఏ. రవీందర్ రెడ్డి తెలిపారు. డీఎస్సీ 2024లో ఎస్జిటి (స్పెషల్ ఎడ్యుకేషన్) 23 పోస్ట్ లు, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) 5 పోస్టులకు అభ్యర్థుల 1:3 లిస్టును డిఈవో నిర్మల్.వీబ్లీ.కామ్ (deonirmal.weebly.com) వెబ్సైట్లో పొందుపరచబడి ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు అందరికి ఫోన్ మరియు మెసేజ్ ల ద్వారా కూడా సమాచారం అందించబడినది. ఈ లిస్టులో ఉన్న అభ్యర్థులు మాత్రమే ఈనెల 29న మంగళవారం ఉదయం 10గంటలకు కొత్త కలెక్టరేట్ నిర్మల్ ఆఫీస్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, రెండవ అంతస్తు ఎస్-17 కి వచ్చి తమ ఒరిజినల్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్స్, రెండు జతల సెట్లపై జిరాక్సుపై గెజిటెడ్ ధ్రువీకరణ చేయించి, వెరిఫికేషన్ చేయించుకోవాల్సిందిగా కోరనైనది. 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు కూడా జత చేయగలరని తెలిపారు.



## టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలి

**మందమర్రి, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
దీపావళి పండగ నేపథ్యంలో ప్రమాదాలకు తావు లేకుండా, చట్టం సూచించిన నిబంధనలు ప్రకారం, సరైన భద్రత ప్రమాణాలు పాటిస్తూ టపాసులు విక్రయించాలని సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి దుకాణ దారులను ఆదేశించారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో దీపావళి సందర్భంగా అనుమతి లేకుండా టపాసులు ఇండ్లు, షాపులు, జన సముదాయాల మధ్య గోదాములలో నిల్వ చేసిన, లైసెన్స్ లేకుండా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నీరు, ఇసుక తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల వద్ద సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. అంతేకాకుండా బాణసంచా విక్రయించే దుకాణదారులు పోలీసుల సూచనలు, నియమ నిబంధనలను అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, దుకాణ యజమానులు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.



## పన్ను చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేస్తాం

**నిర్మల్ అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ మున్సిపల్ పరిధిలోని 42 వార్డుల ప్రజలు తమ పన్నులను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ రెవెన్యూ అధికారి అనూప్ కుమార్ అన్నారు. ఆస్తి పన్ను వసూలుకు 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామని, ప్రతి టీంలో ఐదుగురు అధికారులు ఉంటారని తెలిపారు. దీర్ఘకాలికంగా ఆస్తి పన్ను చెల్లించని వారి ఆస్తులను జప్తు చేస్తామని, ఆస్తులు జప్తు చేసేదాకా ఎదురు చూడకుండా పన్నులను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.



## గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**ఉట్నూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన గురుకులాల ఆర్సిఓగా నూతన బాధ్యతలు స్వీకరించిన అగస్టియన్ ను సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని అయన కార్యాలయంలో ధర్మ స్టూడెంట్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నా గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆర్సివో సానుకూలంగా స్పందించారు. ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, అజయ్, శ్యామ్, అభి, విష్ణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రచురించిన మద్దత్తు ధరకే పంటలను అమ్ముకోవాలి

**ఉట్నూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



రైతులు తమపంటను ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు మాత్రమే అమ్ముకోవాలని హైమండార్ఫ్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సీఈఓ కాంబ్లే ప్రజ్ఞాశీల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యాటించి పంటలను పరిశీలించి రైతులకు పలుసూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు ఏదన్నా సమస్యలు ఎదురైతే వెంటానే ఉట్నూర్ మండల సమాఖ్యను సంప్రదించాలని కోరారు.

## తెలంగాణ ఓపెన్ కరాటే క్యాంపు ఛాంపియన్ షిప్‌లో రామకృష్ణాపూర్ విద్యార్థుల ప్రతిభ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



విక్టరీ షోటో కాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ 2024 కాజిపేట్ లో ఆదివారం జరిగిన పోటీల్లో రామకృష్ణాపూర్ విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు, అండర్ నైన్ స్పారింగ్ విభాగంలో తస్వీక ప్రథమ స్థానాన్ని, స్పారింగ్ అండర్ 17 విభాగంలో మాధురి ప్రథమ స్థానాన్ని, శ్రీహర్షిత ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కటాస్ వివిధ గ్రూపుల నుండి విష్ణు ప్రియ ప్రథమ స్థానం శ్రీ వైష్ణవి ద్వితీయ స్థానం ,అనన్య తృతీయ స్థానం, సామ్యవేద ద్వితీయ స్థానం ,అశ్విత్ ద్వితీయ స్థానం వివిధ భాగాల నుండి గెలుపొందారు, గ్రాండ్ ఛాంపియన్షిప్ ని కైవసం చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులను, కరాటే మాస్టర్ జుల శ్రీనివాస్ నీ విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ దు ఇండియా ఫౌండర్, గ్రాండ్ మాస్టర్ మల్లికార్జున అభినందించారు.

## సింగరేణిలో అవినీతి రహిత వారోత్సవాలు

**మందమర్రి, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలోని అన్ని గనులు డిపార్ట్మెంట్లో ఈ నెల 28 వ తారీఖు నుండి నవంబర్ 03 వరకు అవినీతి రహిత వారోత్సవాలు నిర్వహించబడతాయని ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఏరియా జీఎం కార్యాలయంలో అవినీతి




రహిత వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ సంస్థలతో పాటు మన సింగరేణి సంస్థలో కూడా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వారి ఆదేశానుసారం 1987 సంవత్సరము నందు మన సింగరేణి కంపెనీలో నిఘా విభాగం (విజిలెన్స్ విభాగం) ఏర్పాటు చేయబడినదని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఆధ్వర్యంలో ఈ వారం రోజులు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరిచి అవినీతి నిర్మూలనలో అందరినీ భాగస్వాములను చేయుటే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశమనీ, మన సంస్థలో కూడా ఏమైనా అక్రమాలు జరుగుతున్నాయని గమనించినచొ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు



చేయగలరని. అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. దేశ ప్రగతికి అవరోధం అయిన అవినీతిని నిరోధించు బాధ్యత ఏ కొద్ది మంది మీదనో వదిలివేయకుండా, ప్రతి ఉద్యోగి అవినీతి వలన దేశానికి సంస్థలకు జరిగే నష్టాన్ని గుర్తించి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే ఈ సమస్యను అధిగమించగలమని అన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సింగరేణి ఉద్యోగులకు, అధికారులకు వ్యాసరచన పోటీలు, సింగరేణి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం విజిలెన్స్ "సమగ్రత ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సైలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి డిజిఎం రాజన్న, డివై పిఎం ఆసిఫ్, జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**భైంసా రూరల్,అక్టోబర్ 28,సూర్య మేజర్ న్యూస్:**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టబద్రులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని భాజపా ఎమ్మెల్సీ ఎన్నికల భైంసా మండల ఇంచార్జ్ ఆకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఓటు నమోదు ప్రక్రియ చేపట్టారు.ఈ కార్యక్రమంలో భైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ బండారి, పోలింగ్ బూత్ అధ్యక్షులు, యువకులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ దరఖాస్తుల విధానాన్ని సరళీకరించాలి

**ఉట్నూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్రంలోని ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పట్టబద్రుల నుండి స్వీకరించే దరఖాస్తుల విధానాన్ని సరళీకరించాలని గిరిజన విద్యార్థుల సంఘం నాయకుడు జాదవ్ సోమేశ్ కోరారు. సోమవారం ఆయన ఉట్నూర్ లో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని దింతో చలమంది దరకాస్తు చెయ్యడం లేదన్నారు. కావున వెంటనే దానిని సవరించి నేరుగా దరఖాస్తు స్వీకరించాలన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఉట్నూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూగుప్తా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా పిఒ మాట్లాడుతూ.. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అందించిన ఆర్జీలపై సంబందిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గా గద్దె రాజు బాధ్యతలు స్వీకరణ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ గా గద్దె రాజు సోమవారం సాయంత్రం వేద పండితుల మంత్రోచ్ఛారణతో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు, ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన మురళీకృష్ణ చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు.

### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై

# ప్రత్యేక చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

**మొదటి పేజీ తరువాయి...**

సి.ఐ.టి. ఈ. జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఉన్నత పాఠశాలలో అర్హత గల ఉపాధ్యాయులను నియమించాలని, నాన్-టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. మందమర్రి మండలం క్యాతనపల్లికి చెందిన వేల్పుల ఓదెలు తనకు సంబంధించి సదరం క్యాంపు కొరకు రీ-అసెస్మెంట్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్బస్తీకి చెందిన మంతెన భాస్కర్ తన షాపు పక్కన స్థలములో జరుగుతున్న అక్రమ కట్టడాల తొలగింపుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు నివాసులు తమ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సి.సి. రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన జంగా మరియమ్మ తనకు వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని బెదిరింపులకు పాల్పడగా జాతీయ ఎస్.సి. కమిషన్ సభ్యులను ఆశ్రయించానని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారని, వారిని రిమాండ్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన రేగుంట కొమురయ్య తనకు గల భూమిలో పవర్ గ్రిప్ సంస్థ నిర్మించిన టవర్కు సంబంధించి రావలసిన డబ్బులను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ గిరిజన వాసులు తాము నిరుపేద గిరిజనులమని, తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన బోసాల దుర్గయ్య గతంతో తాము వ్యవసాయం చేసుకుంటున్న భూమి నుండి ప్రకృతివనం పేరిట కొంత భూమిని తీసుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వ భూమి ఉండగా సబ్-స్టేషన్ ఏర్పాటు చేయాలని చెబుతూ మిగతా భూమిని తీసుకుంటున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్ గ్రామానికి చెందిన సిద్దం శ్యామల తాము కళ్యాణలక్ష్మి కొరకు దరఖాస్తు చేసుకున్నామని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన కటుకూరి చంద్రారెడ్డి తాను గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఇందులోకి వెళ్ళేందుకు గత సంవత్సరాలుగా వినియోగించే వాగు ఒడ్డు వెంట ఉన్న దారితో పాటు వాగులో కొంత భాగాన్ని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకొని తమను భూమిలోకి వెళ్ళకుండా అడ్డుకుంటున్నాడని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన లశెట్టి రాజయ్య తన తండ్రి గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని తన పేరిట పట్టా మార్పు చేసి నూతన పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపుదల ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 1, 2024 నాటికి 18 సం.ల వయస్సు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకొనే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపొందించడంతో పాటు తక్కువ పోలింగ్ నమోదు అయిన ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డిగ్రీ కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్లను ఎంపిక చేసి విద్యార్థులకు ఓటు హక్కు విలువపై అవగాహన కల్పించడంతో పాటు ఓటు హక్కుపై పాటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా ఓటు విలువ తెలియజేయాలని తెలిపారు. ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కరపత్రాలు పంపిణీ చేయాలని, ఆటోల వెనుక స్లిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆడియో, వీడియో సాధనాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, అన్ని కళాశాలల్లో ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి ర్యాలీలు, 2కె రన్ కార్యక్రమాలు, షాపింగ్ మాల్స్ వద్ద అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఆదివాసీ, గిరిజన ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకుఫారం-19, పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. దివ్యాంగులు,అంధులు, ట్రాన్సెజెండర్లు, వయోవృద్ధులు, 18 సం.లు వయస్సు నిండి అర్హత గల వారిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదుచేయాలని, ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగించే విధంగా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌కు రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

**- ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కమిటి డిమాండ్**




**బెల్లంపల్లి, అక్టోబర్ 28, సూర్యా మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో నూతనంగా నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిన్న బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే,కలెక్టర్, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో ప్రజాసమస్యలు,కూరగాయల మార్కెట్ సమస్యలు కోకొల్లలుగా ఉంటే వాటిని మరిచి కూరగాయల మార్కెట్ కు గడ్డం వెంకటస్వామి(కాకా)పేరు పెట్టాలని తీర్మానం చేయడం, అందులో అంబేద్కర్ పేరు ప్రస్తావనలోకి వచ్చిన ప్పుడు ఎమ్మెల్యే తో సహా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అంబేద్కర్ పెరు పెట్టాలని తీర్మానం చేయాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకుని పేరు తీర్మానించడం ఇది అనాలోచిత విధానానికి నిదర్శనమని,ఎన్నో దశాబ్దాల నుండి దళిత నియోజకవర్గం బెల్లంపల్లి అని,సామాజిక, విప్లవ, దళిత పోరాటాలకు కేంద్రం బెల్లంపల్లి అని, వ్యక్తుల పేరు కాకుండా వ్యవస్థ మార్పు కోసం దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి,రిజర్వేషన్ల ప్రధాత, రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడు,కొందరివాడు కాదని పేరు కూరగాయల మార్కెట్ కు పెడితే ఈ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు,అన్ని పార్టీల,ప్రజాసంఘాల,కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యా,వ్యాపార,వాణిజ్య,స్వచ్ఛందసంస్థలు ఏకీభవిస్తారని,ఆమోదిస్తారని,హర్షిస్తారని,వెంకటస్వామి అనే వ్యక్తి బెల్లంపల్లికి చేసింది ఏమి లేదని,స్థానికుడు కూడా కాదని,ఎక్కడో హైదరాబాద్ లో నివసించిన వెంకటస్వామి పేరు అధికారం ఉంది కాదా అని అధికార కాంగ్రెస్ నాయకుల మెప్పులు పొందడానికి మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం చేయడం ఇది చాలా వింతగా,విడ్డురంగా,విచిత్రంగా ఉందని,దళిత నియోజకవర్గంలో వుంటూ ప్రపంచ మేధావి అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలితాలను అనుభవిస్తూ ఎన్నో దశాబ్దాల నుండి ఎస్.సి నియోజకవర్గమైన బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టకపోవడం ఆయనను అవమాన పరిచినట్టవుతుందని, అంబేద్కర్ కు సముచిత స్థానం కల్పించక పోగా అంబేద్కర్ ను ఆరాధించే అంబేద్కర్ వాదుల మనోభావాలను దెబ్బ తీసినట్టవుతుందని,ఏ పార్టీ అధికారంలో ఉంటే అధికార బలం ఉంది కదా అని ఆ పార్టీ నాయకుల పేర్లు పెట్టడం సరైంది కాదని,సంబంధిత అధికారులు, బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు మరోసారి ఆలోచించి కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని ,లేనియెడల ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్, సతీష్, సాయి,శేఖర్,అరుణ్,రాకేష్,రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంస్కృతిని భావితరాలకు అందించాలి

**గుడిహత్నూర్: 28 మేజర్ సూర్య న్యూస్:**

ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలకు ఎంత గొప్పదని వాటిని భవిష్యత్తు తరాలకు పదిలంగా అందించాలని బిర్దిగొండ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్,జగన్ అన్నారు సోమవారం మండలంలోని బెల్లూరి గ్రామంలో దండారి ఉత్సవాలలో ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాదిగా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారని ఈ సంప్రదాయాలను భావితరాలకు సైతం అందించే దిశగా ఆదివాసి ప్రతి నిధులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారుఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ గంగారం మహాజన్ జనార్ధన్ గ్రామస్తులు విష్ణు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**- ఏసిపి ఏ వెంకటేశ్వర్లు**

**శ్రీరాంపూర్, అక్టోబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జైపూర్, శ్రీరాంపూర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ సోమవారం శ్రీరాంపూర్ బస్టాండ్ నుండి కొత్త రోడ్డు ఏరియా వరకు పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను రోడ్డు ఆక్సిడెంట్‌లో హెల్మెట్ లేని కారణముగా కోల్పోతున్నారు. కావున ప్రజలు అందరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని తెలియజేసి రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలసిన జాగ్రత్తలను ప్రజలకి సూచించారు. ఈ కార్యక్రమంలో, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, శ్రీరాంపూర్ సి ఐ వేణుచందర్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, పోలీసు సిబ్బంది, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.






## గంజాయి అక్రమరవాణా చేస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

**- 90 గ్రాముల గంజాయి, ఒకస్కూటీ, రెండు సెల్ ఫోన్లు స్వాదీనం**

**బెల్లంపల్లి, అక్టోబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

కాసిపేట మండలంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న, అమ్ముతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లుకాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.రామగుండం సీపీ,మంచిర్యాల డీ సీ పీ, బెల్లంపల్లి ఏ సీపీ ల ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో మందమర్రి ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తూండగా కాసిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుబ్బగూడెం గ్రామ శివారు నీలగిరి చెట్లలో కోమటి చేను గ్రామానికి చెందిన ఇద్దరూవ్యక్తులు, మంచిర్యాల చెందిన ఒక వ్యక్తి గంజాయిని దుబ్బగూడం నీలగిరి చెట్ల క్రింద అమ్ముతుండగా అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.అరెస్ట్ అయిన వారి లో కాసిపేట మండలం కోమటి చేను గ్రామానికి చెందిన జాడి దిలీప్ ,జాడి మొగిలి, మంచిర్యాల పట్టణంలోని శ్రీ శ్రీ నగర్ కాలనీ కి చెందిన రామ టెంకి మధుకర్ లు ఉన్నారని వారి వద్ద నుండి రూ,,2250ల విలువ గల 90 గ్రాముల గంజాయిని స్వాధీన పరచుకుని ఒక స్కూటీ, రెండు సెల్ ఫోన్ లు స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు.

